




# సింహగర్జన

www.simhagarjana.com

Regd.No : AP-03-0000025

ప్రచురణ : పిఠాపురం సంపుటి : 2 సంచిక : 612 ఎడిటర్ : డా. సునీల్ కుమార్ యాండ్ర ఆదివారం14 డిసెంబర్ 2025 పేజీలు : 4 వెల : అమూల్యం





# 6వ పీఠాధిపతి బ్రహ్మర్షి డాక్టర్ ఉమర్ ఆలీషా



1911లో ఉమర్ అలీషా

ఉమర్ ఆలీషా పిఠాపురానికి చెందిన కవి. ఈయన కాలం 1885–1945. ఈయన రాసిన పద్యాలు, గేయాలు, వచన కవితలతో ఒక సంకలనం 'ఖండకావ్యములు' పేరుతో 1950లో మొదటి ముద్రణగా అచ్చుయింది. అటు తరువాత నాలుగో ముద్రణ 2010లో అయింది.

1911 నుంచి 1944 వరకు రాసిన కవితల సంకలనం అది. గొప్ప కవి దేవులపల్లి కృష్ణశాస్త్రి గారిపై ఉమర్ ఆలీషా ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది! "వెడలి పోయెద నీ విశ్వవీధి విడిచి/ కడచి పోయెద నక్షత్ర గతులు మీరి/ పాఱి పోయెదఁ బైలోక పథములకును/ నడచి పోయెద నల గగనాలు దాటి/ అధికులో యధములో యెవరైనఁగాని భ్రాంతులై నాదు వెంట రావలదు మీరు/ భక్తిమై నాదు వెంట రావలదు మీరు%ౌ%" అని ఉమర్ ఆలీషా రాసింది చదివాక కృష్ణశాస్త్రిపై ఆయన ప్రభావం ఉందని తెలిసివస్తోంది. కృష్ణశాస్త్రికి ఉమర్ ఆలీషాతో సాన్నిహిత్యం ఉండేది. 'ఆకులో ఆకునై%ౌ%' అంటూ కృష్ణశాస్త్రి రాసిన కవిత ఉమర్ ఆలీషా రాసిన సంశయం అన్న కవితలో కొంత భాగమే: "ఈ మంచు కొండల్లో/ ఈ మిట్ట పల్లాల/ ఈ మబ్బు యీ మాపు/ ఈ మాడ్కి నేనుండిపోనా/ ఈ ముసుగులో నే కలిసిపోనా/ ఈ చెట్లు ఈ తీగ/ లీ చేల ఈ పూల /ఈ చిత్ర చిత్రాల/ జూచి నే నాగిపోనా/వేచి నేనై కలిసిపోనా%ౌ%. ఈ యేరు గాలిలో/ ఈ యడవి వీథుల్లో/ ఈ యాకు పొదల్లో/ నే యొంటిగా నిల్చిపోనా/ నే రాయినై కలిసిపోనా%ౌ%" శిల్పం రీత్యా గమనిస్తే ఈ కవిత నుండే కృష్ణశాస్త్రి 'ఆకులో ఆకునై' వచ్చిందని తెలిసిపోతుంది. ఆకులో ఆకునై కవిత పరిధి కన్నా ఉన్నతమై ఉమర్ ఆలీషా కవిత ఒక గొప్ప ముగింపుతో ఉంటుంది.

"ఇంక నస్తేయ మేది నాకేటి సిగ్గు/ ఇంక వ్రతభీతి యేది నాకేటి సిగ్గు" అని 'నాకేటి సిగ్గు' అన్న కవితలో ఉమర్ అలీషాహ్ అంటారు. ఆ మాటలే కృష్ణశాస్త్రి "నవ్విపోదురుగాక నా కేటి సిగ్గు" మాటలకు మూలం. "ఆకాశపు టెడారిలో కాళ్లు తెగిన ఒంటరి ఒంటెలాగుంది జాబిల్లి" అని శ్రీశ్రీ అంటే "దర్పకుఁడు వచ్చి వంచిన ధనువువలెను/ పాలకడలిలోపలి వెండి పడవవలెను/ ప్రకృతి కన్య త్రావెడు పాన పాత్రవలెను/ నభముపైఁ దోఁచె రెండవనాటి విభుఁడు" అని అన్నారు ఉమర్ ఆలీషా. "ఈ ప్రణయ గీత మెందుండి యేగుదెంచు/ ఈ యమృత కంఠ మే వ్యక్తి నెనసి వచ్చు/ ఈ రసాత్మకాక్షర సమాధ్యాయ మెందు/ నణఁగియున్నది యెవరి దాస్యమునఁగలదు దాస్యశృంఖలాబద్ధ విద్యావధూటి/ కేది యీ రీతి స్వాతంత్ర్య మేది సొగసు/ ఏది నా పాట నా గీత మేది కవిత%ౌ%" అని ఉమర్ ఉమర్ ఆలీషా అన్నది తెలిశాక మనకు రవీంద్రనాథ్ ఠాగూర్ గుర్తుకు వస్తారు. రవీంద్రనాథ్ ఠాగూర్ కవితల స్థాయిలో ఉమర్ ఆలీషా గొప్ప కవితలు రాశారు. ఇవాళ ప్రపంచవ్యాప్తంగా ఎక్కువగా చదవబడుతూనూ, గొప్ప కవితలుగానూ పరిగణించబడుతున్న జలాలుద్దీన్ రూమీ, ఖలీల్ జిబ్రాన్ కవితలకు దీటుగా ఉమర్ ఆలీషా కవితలు రాశారు. ఆయనది విశ్వస్థాయి రచనాసంవిధానం. సార్వకాలిక, సార్వజనీన కావ్యరచన ఆయనది.




"ఎంతకాలంబు కన్నీళ్ల నీ విధాన/ కార్చి యెలుగెత్తి యేడ్చి నిన్ గాంచలేక/ జీవములుపుత్తు నో స్వామి చెప్పవేమి?/ ప్రాణములు నిల్పుదునో స్వామి పలుకవేమి?" అనీ, "ఎవరి కెవరు లేరు/ ఎవరి కేదీ రాదు/ చవిలేని ఈ పాట/ చాలించ రాదా?" అనీ, "ప్రొద్దుపొడిచే వేళ/ ప్రొద్దు కుంకే వేళ/ వద్దన్న రాగాలు వాలిపోతాయా?" అనీ, "ఊడల్లో ఉయ్యాల/ ఊగుచుండే ఊసు/ వాడల్లో చెప్పితే/ అర్థమవుతుందా?" అనీ, "అసువులు నోట వచ్చినవి యక్కట నీకయి నిల్చి యుండె నో/ బిసరుహనేత్ర నే చనిన వెన్కను వచ్చిన లాభమేమి నిన్/ కసిమస వీడునే వలపు నన్ గల శక్తి నినున్ దహియింపఁగా/ ససియని రాకపోయిన శ్మశాసనమునొద్దకు రాకపోదువే" అని, "ప్రాణములు నీదు పాదాల పైని విడిచి/ మట్టినై నీవు త్రొక్కెడి మార్గమందు/ నుండ నూహింతు జీవిత ముందు వఱకు/ నేడ్చుచుందును నిన్ను వీక్షించు కొఱకు" అని ఉమర్ ఆలీషా అన్నవి తెలిశాక ఆయన విశ్వకవి అని అవగతమౌతుంది. "మావారి రక్తంబు/ మావారి కండలు/ మావారి ప్రాణాలు/ ఈ నేల బలివేసి/ ఈ భూమి తెగకోసి/ ఈ పొలములో దోసి/ మేము గడియించి, యిట/ మేము నివసించి/ పండించినాము యీ/ ఎండిపోయిన బీళ్లు ఖండించినాము%ౌ%" అనీ, "దోర్దండ రక్కసి రాళ్ల/ నిండించితిమి ప్రేమ/ రసవాహినుల%ౌ%" అని కూడా ఉమర్ ఆలీషా అన్నారు.

ఉమర్ ఆలీషా 68 పాదాల ఉత్పలమాలిక రాశారు! కర్ణాటక సంగీతంలోని కీర్తనల కర్తలలా ఉమర్ ఆలీషా కవితల్లో కొన్నిటికి తమ పేరును నామ ముద్రగా వాడారు. పారశీ కవులు ఈ సంప్రదాయాన్ని పాటిస్తారు. దాన్ని తఖల్లుస్ అంటారు. అరబీ, ఫార్సీ, ఉర్దూ భాషల్లో ప్రావీణ్యం ఉన్న ఉమర్ ఆలీషా 1916లో ఫార్సీ మస్నవీని తెలుగులోకి అనువదించారు. కవి హాలీ రచనల్ని అనువదించారు. ఇక్బాల్ కవి రాసిన "చీనా అరబ్ హమారా%ౌ%" రచనను అనువదించారు.

తొలిసారి తెలుగులోకి రుబాయీని తెచ్చిన కవి ఉమర్ ఆలీషా. 1923లో ఫార్సీ కవి హాఫిజ్ రుబాయీలు కొన్నిటిని తెలుగులోకి అనువదించారు ఆయన. 1924లో రాయప్రోలు సుబ్బారావు ఉమర్ ఖయ్యాం రుబాయీలను ఫిట్జ్ జెరాల్డ్ ఇంగ్లీష్ అనువాదం నుండి తెలుగులోకి అనువదించారు. ఉమర్ ఖయ్యాం రుబాయీలకన్నా ముంఉమర్ ఆలీషా ద్వారా హాఫిజ్ రుబాయీలు తెలుగులోకి వచ్చాయి. తెలుగులోకి వచ్చిన తొలి ఫార్సీ రుబాయీ: "జయ మీ వెజ్జునిరాక నాడిని పరీక్షన్ జేయు జీసస్సు దు/ ర్జయ దుఃఖాల వేలార్ప కశ్రువులబీ జోస్యంబాడుచుంటిన్ ద డ/ క్షయ తేజస్సున కేనెకా దవసి 'మూసా' వచ్చి యాచించు ని/శ్చయ మీవీటికి వచ్చువారలు నిరాశన్ వోయిరే యెవ్వరేన్." 1926లో భారతి పత్రికలో ఉమర్ ఖయ్యాం రుబాయీలను నేరుగా ఫార్సీ నుంచి అనువదించి ప్రకటించడం మెదలుపెట్టారు ఉమర్ ఆలీషా. 720 ఉమర్ ఖయ్యాం రుబాయీలను అనువదించారు. మనదేశంలో స్వామి గోవింద తీర్థ తరువాత ఎక్కువ సంఖ్యలో ఉమర్ ఖయ్యాం రుబాయీలను అనువదించినది ఉమర్ ఆలీషా. ఉమర్ ఖయ్యాంను అర్థం చేసుకోవడానికి తెలుగులో ఉమర్ ఆలీషా అనువాదాలే సరైనవి. తెలుగులో వచ్చిన ఉమర్ ఖయ్యాం రుబాయీల అనువాదాల్లో ఉమర్ ఆలీషా చేసినదే మేలైనది.

తెలుగులో తొలిసారి రుబాయీ తరహా రచన అంటే 1, 2, 4 పాదాల్లో కాఫియాతో రాసిన కవి ఉమర్ ఆలీషా. ఉమర్ ఖయ్యాం రుబాయీని రుబాయీ పోకడలో ఉమర్ ఆలీషా ఇలా అనువదించారు: "మనుజ కోటిలో దెలివిగా మసలవలయు/ నెల్ల పనులందు శాంతిమై నెసగవలయు/ శ్రవణ నయన జిహ్వేంద్రియ శక్తులెంత/ గలిగియున్నను లేనట్లె మెలగవలయు". ఉమర్ ఆలీషా "భరతమాత" అన్న జాతీయ కవి. "యోగ సమాధి", "మోక్షసిద్ధి" అంటూ భారతీయతను నింపుకున్న కవి. "జాతీయవిద్య", "జన్మభూమి", "శ్రీరాముడు" అంటూ గొప్పగా రాయడమే కాకుండా దేశమాత దండకాన్ని కూడా రాశారు! గత వందేళ్లలో శేషేంద్ర శర్మ, విశ్వనాథ సత్యనారాయణలతో పాటు తెలుగులో అంతర్జాతీయస్థాయి కవిత్వం అందించిన వారు ఉమర్ ఆలీషా.



ప్రస్తుతం ప్రపంచంలో ఏ విధమైన కావ్యరచనా సంవిధానం గొప్పదని ఎక్కువగా చదవబడుతోందో ఆ సరళిలోనూ, ఆ భావపుష్టితోనూ ఉమర్ ఆలీషా కవిత్వం రాశారు.

కవిగా వీరి గురించి తెలుగువాళ్లకు పెద్దగా తెలియరాక పోవడం తెలుగు కవిత్వానికి జరిగిన హాని. ఆరుద్ర తమ సమగ్ర ఆంధ్ర సాహిత్య చరిత్రలో ఉమర్ ఆలీషాను ఎందుకు ప్రస్తావించ లేదో? ఇతర సాహితీ చరిత్రకారులు కూడా పెద్దగా ఉమర్ ఆలీషా ప్రస్తావన చెయ్యలేదు. ఈ వ్యాస రచయిత ఇటీవల కొన్ని ఉమర్ ఆలీషా కవితల్ని ఇంగ్లీష్‌లోకి అనువదించి అమెరికా, ఫ్రాన్స్ దేశాల వెబ్ పోర్టల్స్‌లో ప్రకటించడం జరిగింది. కొన్ని దేశాల వాళ్లు ఉమర్ ఆలీషా కవిత్వం గొప్పగా ఉందని తెలియజేశారు. ఉమర్ ఆలీషా వంటి ఒక గొప్ప తెలుగు కవి తెలుగువాళ్లకు అంతగా తెలియకపోవడం బాధాకరం. తెలుగు అధ్యాపకులూ, పరిశోధకులూ ఉమర్ ఆలీషా కవిత్వంపై దృష్టిపెట్టి ప్రస్తుత, భవిష్యత్ తరాల వారికి ఆయన కవిత్వాన్ని ఒంటబట్టించాల్సిన అవసరం ఉంది.

ఆ వాదం, ఈ వాదం అంటూ గత కొన్ని దశాబ్దాలుగా తెలుగు కవిత్వం చెల్లాచెదురైపోయింది. ఈ పరిస్థితిలో ఉమర్ ఆలీషా గారి కవిత్వం తెలుగుకు ఎంతో అవసరం. మన తెలుగులో వచ్చిన గొప్ప కవిత్వానికి మనం పాఠకులం అవ్వాల్సిన అవసరం ఉంది. గొప్ప కవిత్వానికీ, అంతర్జాతీయ స్థాయి కవిత్వానికీ అలవాటుపడాల్సిన క్రమంలో భాగంగా ఉన్నపళాన మనం ఉమర్ ఆలీషా కవిత్వానికి మాలిమి అవాల్సిన అవసరం ఉంది. ఉదాత్తమైన ఉమర్ ఆలీషా కవిత్వానికి ఇకనైనా ఉన్నతమైన స్థానం రావాల్సిన అవసరం ఉంది.



# నిష్కామ కర్మ - విముక్తికి దారి



నిష్కామ కర్మ అంటే ఏ విధమైన ఫలాపేక్ష లేకుండా, నిస్వార్థంగా చేయబడే చర్య.
ఫలితంపై ఆశ లేకుండా, కర్తవ్యంగా మాత్రమే చేసే కర్మనే నిష్కామ కర్మగా భారతీయ తత్త్వశాస్త్రం నిర్వచిస్తుంది. ఈ మార్గం ద్వారా మనిషి ఆత్మశుద్ధిని పొందుతూ చివరికి విముక్తి దిశగా ప్రయాణిస్తాడు.
ఇదే కర్మయోగం యొక్క అసలైన సారాంశం.

**కర్మ యొక్క మూడు గుణాలు**

భారతీయ తత్త్వశాస్త్రంలో ప్రతి కర్మను దాని అంతర్గత గుణాల ఆధారంగా మూడు వర్గాలుగా విభజించారు:

**1. సాత్త్విక కర్మ**

స్వచ్ఛమైన మనస్సుతో, శాంతిని పెంపొందించే విధంగా, కర్తవ్యభావంతో చేయబడే కర్మ సాత్త్వికం.
నిష్కామ కర్మ ప్రధానంగా ఈ వర్గానికి చెందుతుంది.

**2. రాజసిక కర్మ**

ఫలాపేక్షతో, అహంకారంతో, దూకుడుతో చేయబడే చర్యలు రాజసిక కర్మలు.

**3. తామసిక కర్మ**

అజ్ఞానం, అలసత్వం, బాధ్యతారాహిత్యం, చీకటి లేదా జడత్వంతో కూడిన చర్యలు తామసిక కర్మలు.
ఈ మూడు గుణాల ప్రభావం నుండి పైకి లేచి శుద్ధమైన సాత్త్విక స్థితిని సాధించడం కర్మయోగ సాధన యొక్క లక్ష్యం.

**కృష్ణుడి ఉపదేశం - సమత్వమే యోగం**

భగవద్గీతలో కృష్ణుడు అర్జునునికి స్పష్టంగా ఉపదేశిస్తాడు:
"యోగంలో స్థిరపడి, అనుబంధాన్ని విడిచిపెట్టి నీ కర్తవ్యాన్ని నిర్వర్తించు.
విజయం%-%వైఫల్యాలలో సమానమనస్సుతో ఉండడమే యోగం."
శరీరంతో అయినా, మనస్సుతో అయినా, బుద్ధితో అయినా, ఇంద్రియాలతో అయినా ం అనుబంధాన్ని త్యజించి ఆత్మశుద్ధి కోసం చేసే ప్రతి చర్య నిష్కామ కర్మ అవుతుంది.
కర్మఫలాన్ని త్యజించినవాడు అంతర్గత శాంతిని పొందుతాడు.

**కర్మ మరియు యోగం - అర్థం**

కర్మ అంటే కేవలం శారీరక చర్యలు మాత్రమే కాదుబీ
ఆలోచనలు, మాటలు, భావాలు, కార్యాచరణ ం ఇవన్నీ కర్మలో భాగమే.
యోగం అంటే ఐక్యత.
వ్యక్తిగత ఆత్మను సార్వత్రిక చైతన్యంతో లేదా దైవిక బ్రహ్మతో అనుసంధానించే ప్రక్రియ.
ఈ రెండూ కలిసినప్పుడు ఏర్పడేదే కర్మయోగం ం అది నిస్వార్థ చర్యల ద్వారా ఆధ్యాత్మిక వృద్ధి మరియు దైవంతో ఐక్యతను లక్ష్యంగా చేసుకునే మార్గం.

**త్యాగం మరియు నిష్కామ కర్మ**

కృష్ణుడు స్పష్టంగా చెబుతాడు ం
త్యాగం మరియు కర్మ రెండూ అవసరమే.
కానీ నిస్వార్థంగా చేయబడే కర్మే అత్యున్నతమైనది.
కర్మ చేయకుండా త్యాగం సాధ్యం కాదుబీ
కానీ
ఫలాపేక్షతో చేసే కర్మ మనిషిని బంధిస్తుంది.
నిష్కామ కర్మ మాత్రం బంధనాల నుంచి విముక్తికి దారి తీస్తుంది.

**విశ్వ చక్రం మరియు కర్తవ్యబోధ**

కృష్ణుడు సృష్టి యొక్క విశ్వ చక్రాన్ని వివరిస్తూ, జీవులు మరియు విశ్వం మధ్య ఉన్న పరస్పర ఆధారతను వివరించాడు.
ప్రతి వ్యక్తి తనకు నిర్దేశించిన కర్తవ్యాన్ని నిర్వర్తించాలి.
అలా చేయడం ద్వారా అతడు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాడు.
కర్మయోగ సాధన ద్వారా మనిషి గుణాల ప్రభావాన్ని అధిగమించి, స్వచ్ఛమైన సాత్త్విక స్థితిని సాధించగలడు.
నిష్కామ కర్మ అనేది కేవలం తత్త్వశాస్త్రం కాదు ం అది జీవన విధానం.
ఈ మార్గాన్ని అనుసరించినవాడు క్రమంగా ఆధ్యాత్మిక పరిపక్వతను సాధించి చివరికి విముక్తిని పొందగలడు.

# మహాసంకల్పం



ఇది పరీక్ష
విషమ పరీక్ష

మనల్ని మనం కాపాడుకుంటూ
రాష్ట్రాన్నీ..
దేశాన్నెలా కాపాడుకోవాలో
రాయాల్సిన పరీక్ష
శ్రద్ధగా ఆలోచించి
బాధ్యతగా అవలోకించి
గట్టెక్కాల్సిన పరీక్ష

మాదక ద్రవ్యం
మన దేశానికి పట్టిన దెయ్యం
రేపటి ప్రభాతాలను
ప్రలోభాల పాలు చేస్తున్న భూతం
ఆ మత్తు పదార్థం
ఇప్పుడు మన భవితవ్యాన్ని
ఛిద్రం చేస్తున్న మనోవైకల్యం

మెల్లగా మన జీవితాలను
చీకట్లోకి విసిరిస్తూ
అబద్ధపు ఆనందాల్లోకి నెట్టేస్తూ
విచక్షణ కోల్పోయేలా చేసే
సంఘవిద్రోహ విషాదం

అది బయట పడలేని వ్యసనం
అది వినేందుకే భయపడే
మానవజాతి వినాశన శాసనం

ప్రశాంతంగా సాగిపోతున్న
జీవితనౌకను చుట్టుముట్టి
కల్లోలం సృష్టించే పెను తుఫాను
అప్పుడే లోకాన్ని చూస్తున్న యువత
బంగారు భవిష్యత్తును కాల్చేసే సైతాను

నిర్మల మందాకినిలా
సాగిపోతున్న బతుకుల్లోకి
ఆ యమపాశానికి ఆహ్వానం పలకొద్దు
అందంగా మెరుస్తూ కనబడే
ఆ శ్వేతనాగుతో కాటేసుకోవద్దు
మనల్ని అమాంతంగా
భ్రమల్లోకి విసిరేసి
కట్టు బానిసలను చేసుకుని
కనికట్టు చేసే పట్టు దానికి ఇవ్వద్దు
ఇది యుద్ధం చేయాల్సిన సమయం
ఈ సమయంలో చేయాల్సిందే యుద్ధం
ఔను
ఇది యువత చేయాల్సిన యుద్ధం
యువత భవిత కోసం
మనందరం చేయాల్సిన సమరం

డ్రగ్ మహమ్మారిని అంతమొందించేందుకు
మనలో సలసల మరగాలి రుధిరం

ఇది కావాలి మహా సంకల్పం
ఇందులో గెలవడమే మన లక్ష్యం
మాదకద్రవ్యాన్ని నిర్మూలిస్తేనే
ఈ రాష్ట్రం సుభిక్షం
లేకుంటే ఈ దేశం మహాస్మశానం.

మౌనశ్రీ మల్లిక్
8919338546



# హంపిలో అడుగుపెడితే చాలు



'హంపి'లో రామాయణకాలం నాటి ఆనవాళ్లు కనిపిస్తాయి. కృష్ణదేవరాయల కాలం నాటి వైభవం కళ్ల ముందు కదలాడుతుంది. రామాయణ కాలంలో పంపానదిగా పిలవబడినదే ఇప్పుడు తుంగభద్రగా పిలవబడుతోందని చరిత్ర చెబుతోంది. రామాయణ కాలంలో సుగ్రీవుడి పాలనలో ఈ ప్రాంతం ఉండేదని చెబుతారు. అళియ రామారాయల మరణానంతరం తళ్లికోట యుద్ధం సమయంలోనే ఇక్కడి ఆలయాలు ధ్వంసం చేయబడ్డాయి. శిధిలాలయాలే అయినప్పటికీ, ఆనాటి ఘన చరిత్రను అవి ఆవిష్కరిస్తూనే వున్నాయి.
అనేక ఆలయాల సమాహారంగా కనిపించే ఈ క్షేత్రంలో .. 'విరూపాక్ష స్వామి ఆలయం' .. కోదండ రామాలయం' .. 'కృష్ణాలయం' .. 'విఠలాలయం' .. 'రఘునాథ ఆలయం' .. 'రంగనాథ ఆలయం' .. 'అనంత శయన ఆలయం' .. 'అచ్యుతరాయ ఆలయం' .. 'అంతర్భా ఆలయం' .. 'విష్ణుమూర్తి ఆలయం' .. 'ఆవగింజ గణపతి ఆలయం' .. 'శనగగింజ గణపతి ఆలయం' 'వరాహస్వామి ఆలయం' .. 'చంద్రశేఖర స్వామి ఆలయం' .. 'ఏకశిల రథం' .. 'దసరా దిబ్బ' .. 'సభా మంటపం' .. 'జల లింగం' .. అక్కడి శిల్పకళ ఆనందాశ్చర్యాలను కలిగిస్తాయి. 'హంపి'లో అడుగుపెడితే చాలు, అడుగడుగునా అనేక విశేషాలు కనిపిస్తాయి .. మనసును అనుభూతుల మందిరం చేస్తాయి.



# కాలం తలకిందులవుతుంది

(ఒక చిన్న ఆధ్యాత్మిక కథ – మన అందరి కోసం)

జీవితం అంటే శాశ్వతమైన నవ్వులు కాదు.
జీవితం అంటే అంతులేని కన్నీళ్ళూ కాదు.

కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు.
ఆకాశము %–% పాతాళం మధ్య మనిషి ప్రయాణమే జీవితం.

ఈ సత్యాన్ని అద్భుతంగా చెప్పే ఒక ఆధ్యాత్మిక సంఘటన ఇది.

ఒకరోజు శ్రీమహావిష్ణువు శిరస్సుపై ఉన్న కిరీటం, స్వామివారి పాదాల దగ్గర ఉండే పాదుకలను చూసి హేళన చేసింది.

"నేను స్వామివారి శిరస్సుపై ఉంటాను.
నువ్వేమో పాదాల దగ్గర.
మనుషులు నిన్ను తొడుక్కుని తిరుగుతారు%ొ
%ఇంటికి వచ్చాక గుమ్మంలోనే వదిలేస్తారు.
నీకు దక్కే గౌరవం అంతే.
కానీ నన్ను మాత్రం అత్యంత జాగ్రత్తగా, అర్హత ఉన్న చోట మాత్రమే ఉంచుతారు."


అని గర్వంగా నవ్వింది కిరీటం.

పాదుకలు వాదనకు దిగలేదు.
మాటలతో పోరాడలేదు.
కానీ మౌనంగా బాధపడ్డాయి.


కొంతకాలానికి స్వామివారు బయటకు వెళ్ళినప్పుడు, పాదుకలు తమ బాధను ఆయనకు తెలియజేశాయి.
శ్రీమహావిష్ణువు ప్రశాంతంగా అడిగాడు

"నా పాదాలకు రక్షణ ఇచ్చే మీరు ఎందుకు బాధపడుతున్నారు?
కిరీటం మాటలకేనా?
పాదుకలు జరిగినదంతా చెప్పాయి.
అప్పుడు స్వామివారు అన్నారు
"బాధపడవద్దు.
కాలం తారుమారు అవుతుంది.
నేను రామావతారంలో మిమ్మల్ని పద్నాలుగేళ్ళ పాటు సింహాసనంపై ఉంచుతాను."
ఆ మాటే నిజమైంది.
రామావతారంలో అరణ్యవాసం సమయంలో, భరతుడు రాముని పాదుకలను సింహాసనంపై ఉంచి రాజ్యపాలన చేశాడు.
ప్రతిరోజూ భరతుడు నమస్కరిస్తుండగా


సింహాసనం మీద ఉన్నది పాదుకలు,
శిరస్సుపై వంగినది కిరీటం.
అప్పుడు కిరీటం తన అహంకారాన్ని గుర్తుచేసుకుని, మౌనంగా సిగ్గుతో తలవంచింది.
ఈ కథ చెప్పే కఠినమైన సత్యం ఇదే



ఎవ్వరినీ చిన్నచూపు చూడవద్దు.
ఈరోజు నీ కింద ఉన్నవాడు, రేపు నీకు దారి చూపవచ్చు.
గర్వం కాలానికి ఎదురు నిలవదు.
కష్టం శాశ్వతం కాదు.
సంతోషమూ శాశ్వతం కాదు.
నవ్వులు%–%కన్నీళ్ళు కలిసినదే జీవితం.
కాలం మారుతుంది.
స్థితులు మారుతాయి.
మారనిది ఒక్కటే ం మన ప్రవర్తన విలువ.



అది ఉంటే, కాలం ఏ వైపు తిరిగినా మనిషి నిలబడగలడు.
ం ఏకదంత ( భారతీయ ప్రాచీన విద్య సంస్థ )




VB ENTERTAINMENTS
BULLITHERA AWARDS 2025
&
FNCC
NEW YEAR FEST
DECEMBER 31
FROM 5 PM
GET READY FOR A SPECTACULAR NIGHT!
VB
Bullithera Awards
Sreemitra
TOWNSHIPS PVT. LTD.
NCD
NIKHILA CONSTRUCTIONS AND DEVELOPERS
Redefining urban homescapes
BHAMA
EMPORIO
VIYARA
925 SILVER JEWELLERY
MUKUNDA
JEWELLERY
Our partners
FNCC
Regd.No : AP-03-0000025
సింహగర్జన
www.simhagarjana.com
Varahi
CAPTURES

# "కిల్ పైరసీ - సపోర్ట్ స్మాల్ బడ్జెట్ సినిమా"



## - డిసెంబర్ 21న మెగా సైకిల్ ర్యాలీ

హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 13 : "చిన్న బడ్జెట్ చిత్రాలకు ప్రోత్సాహం అందించాల్సిందిగా మరియు పైరసీ సినిమాలను చూడొద్దంటూ" సినీ స్వచ్ఛంద సంస్థ సినెటేరియా ఫౌండేషన్ మరియు హైదరాబాద్ సైక్లింగ్ క్లబ్ లు సంయుక్తంగా ఈనెల 21న మెగా సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నాయి.

ఈ "కిల్ పైరసీ - సపోర్ట్ స్మాల్ బడ్జెట్ సినిమా" - మెగా సైకిల్ ర్యాలీ పోస్టర్ ను తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పి.భరత్ భూషణ్, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ పూర్వ అధ్యక్షుడు సి.కళ్యాణ్ మరియు తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణ గౌడ్ లతో కలిసి తెలుగు ఫిలిం ఛాంబర్ కార్యాలయంలో ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకులు చంద్ర మహేష్, ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, కె మ్యూజిక్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియాంక మన్యాల్, సినెటేరియా అధినేత వెంకట్ బులెమోని, రాయల్ గ్రూప్ చైర్మన్ గోపి రాజు, తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ %ు% ఇండస్ట్రీ బ్యాంకింగ్ కమిటీ చైర్మన్ హరి గోవింద్ ప్రసాద్, మహీంద్రా %ు% మహీంద్రా సీనియర్ మేనేజర్ రవికుమార్, విజయచిత్ర ఎడిటర్ విజయ్, సంగీత దర్శకుడు సత్య కష్యప్, సినెటేరియా డైరెక్టర్ శ్రీమతి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

తెలుగు ఫిలిం చాంబర్ నుంచి మొదలుకొని కె.బి.ఆర్ పార్క్ వరకు నిర్వహించనున్న ఈ మెగా సైకిల్ ర్యాలీలో తెలుగు సినిమా రంగానికి చెందిన పలువురు నిర్మాతలు, నటీనటులు, దర్శకులు, టెక్నీషియన్లు పాల్గోనున్నారు.

ఈ మెగా ర్యాలీలో పాల్గొనదలచిన ఆసక్తి పరులు ఫోన్ నంబర్ 87122 17555 ద్వారా తమ పేరు నమోదు చేసుకుని, ఉచిత పాస్ పొందవచ్చు.






# తల్లి కూతురు సెంటిమెంట్ తో విడుదలకు సిద్ధమవుతున్న "కిల్లర్" ఫేమ్ జ్యోతిఅపూర్వ "విచిత్ర"



హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 13 : సిస్ ఫిలిమ్స్ బ్యానర్ పై జ్యోతి అపూర్వ ప్రధాన పాత్రలో రవి రావణ్ రుద్ర, శ్రేయ తివారి హీరో హీరోయిన్ గా 'బేబి' శ్రీ హర్షిణి, మీనావాసు ప్రత్యేక పాత్రలో సైఫుద్దీన్ మాలిక్ నిర్మాణ దర్శకత్వంలో విడుదలకు సిద్ధంగాఉన్న చిత్రం 'విచిత్ర' త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. తల్లి కూతుళ్ళ సెంటిమెంట్ హృదయాలను హత్తుకునే కథ కధనంతో చక్కటి ఫ్యామిలీ ఎంటర్టైనర్ తెరకెక్కిన "విచిత్ర" ఇటీవలే సెన్సర్ పనులు పూర్తి చేసుకొని విడుదలకి సిద్ధమవుతుంది. ఈ సందర్భంగా ఈ చిత్రం దర్శక నిర్మాత సైఫుద్దీన్ మాలిక్ మాట్లాడుతూ ఒక ఆత్మీయమైన ఒక తల్లి కూతుళ్ళ సెంటిమెంట్ తో రూపొందిన చిత్రం "విచిత్ర". ప్రతి కుటుంబం తల్లి ప్రేమ, త్యాగం, బంధం గురించి ఆలోచించేలా చేసే హృదయాన్ని తాకే చిత్రం "విచిత్ర". ఈ చిత్రాన్ని 2026 కొత్త సంవత్సరంలో విడుదలకి సిద్ధం చేస్తున్నాం. అలాగే మ్యూజిక్ డైరెక్టర్ నిజాని అంజన్ ఇచ్చిన పాటలు ప్రతి ఒక్కరికి ఆకట్టుకుంటాయి. ముఖ్యంగా తల్లి సెంటిమెంట్ చిత్ర పాడిన సాంగ్ మరియు ఐటమ్ సాంగ్ ప్రత్యేక ఆకర్షనగా నిలుస్తాయి అని దర్శకనిర్మాత సైఫుద్దీన్ మాలిక్ తెలిపారు. నటీనటులు జ్యోతి అపూర్వ, రవి, శ్రేయ తివారి, 'బేబి' శ్రీ హర్షిణి, మీనావాసు, రవి ప్రకాష్, సూర్య, ఛత్రపతికి శేఖర్, జబర్దస్త్ ఉద్ధండులు అప్పారావు, త్రినాథ్, సత్తిపండు, బాబీ తదితరులు అద్భుతంగా నటించారు. స్టోరీ సీస్ ఫిలిమ్స్, ఎడిటింగ్ - కడిమిశెట్టి లక్ష్మీనారాయణ,

కో డైరెక్టర్ ధనుంజయ్ రావ్ ఇలపండ,

సంగీతం : నిజాని అంజన్, పి.ఆర్.ఓ : కదలి రాంబాబు, దయ్యాల అశోక్, నిర్మాత దర్శకత్వం - సైఫుద్దీన్ మాలిక్.

# ఉస్తాద్ భగత్ సింగ్' తొలి పాట... లక్ష మందితో లిరిక్ షీట్ ఆవిష్కరణ

### -అభిమానుల చేతుల మీదుగా 'ఉస్తాద్ భగత్ సింగ్' తొలి పాట




పవర్ స్టార్ పవన్ కల్యాణ్, డైరెక్టర్ హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా బృందం సరికొత్త ప్రచారానికి శ్రీకారం చుట్టింది. సినిమా చరిత్రలో తొలిసారిగా, అభిమానుల చేతుల మీదుగా తొలి పాట లిరిక్ షీట్‌ను ఆవిష్కరించే కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ మేరకు లక్ష మంది అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రత్యేకంగా ఒక వెబ్‌సైట్‌ను రూపొందించింది.

'దేఖ్ లేంగే సాలా' అంటూ సాగే ఈ పాట లిరిక్ షీట్‌ను లాంచ్ చేసేందుకు అభిమానులు చిత్ర బృందం సూచించిన వెబ్‌సైట్‌లోకి వెళ్లి కొన్ని సులభమైన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది. లక్ష మంది తమ ఎంట్రీలను నమోదు చేసిన వెంటనే, అదే వెబ్‌సైట్‌లో లిరిక్ షీట్ ప్రత్యక్షమవుతుంది. ఈ వినూత్న ప్రచారంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఈ పాటను ఈరోజు సాయంత్రం 6:30 గంటలకు అధికారికంగా విడుదల చేయనున్నారు.

ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా, 'దేఖ్ లేంగే సాలా' పాటకు భాస్కరభట్ల సాహిత్యం సమకూర్చారు. ఈ చిత్రంలో పవన్ కల్యాణ్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. 'గబ్బర్ సింగ్' తర్వాత పవన్-హరీశ్-దేవిశ్రీ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అభిమానులు భారీ అంచనాలతో ఎదురుచూస్తున్నారు.

Published and Owned by Yandra Sri Veera Venkata Suneel Kumar, Door No : 14-1-52, Beside Union Bank of India, Main Road, Pithapuram, Kakinada District, AP, Pin : 533450. Cell - 9966655091. Registration No : AP-03-0000025, Email ID : kumarjournalist555@gmail.com, Editor : Dr Suneelkumar Yandra, Chief Editor : Maddirala Roja, www.simhagarjana.com



VISHNU BOPPANA
Cell: 8008506896
వి.బి. ఎంటర్‌టైన్‌మెంట్స్
బుల్లితెర అవార్డ్స్ - 2025
ANNIVERSARY
11th
YEARS
BULLITHERA AWARDS - 2025
FNCC, FILM NAGAR,
JUBILEE HILLS, HYD.
31 DECEMBER 2025.
AT 5:30 pm ONWORDS
Sreemitra
TOWNSHIPS REALTORS LLP.
NCD
NIKHILA CONSTRUCTIONS
AND DEVELOPERS
Redefining urban homescapes
MUKUNDA
JEWELLERY
BHAMA
EMPORIO
VIYARA
925 SILVER JEWELLERY
FNCC
Varahi
CAPTURES
సింహగర్జన


EXCLUSIVELY FOR FILM INDUSTRY
& BUSINESS LEADERS
Cinetaria
MEDIA WORKS
Media Partner
THE TIMES OF INDIA
Cinetaria
LUXURY EXPO 2025
PROPERTY | AUTOMOBILE | JEWELLERY | LIFESTYLE
Exclusively Designed for Excellence and Dreamers...
Luxury Lifestyle Legacy
SCAN FOR
VVIP GOLDEN PASS
#THE_GAME_CHANGER_EVENT
DEC
27-28
2025
Beyond the Box Office, Invest in the Empire That Defines your Legacy
METRO TV
Jubilee Hills Convention Center
Jubilee Hills, Hyderabad, Telangana


STREE SHAKTHI
AWARDS
PRACHARAM MEDIA'S
STREE SHAKTHI
PRATHIBA AWARDS 2025
70 Faces of Stree Shakthi, celebrating women of strength and excellence
ON
22-23
DECEMBER
2025
Malla Reddy University, Hyderabad
BE THE BRAND BEHIND
INDIA'S MOST INSPIRING WOMEN LEADERS CELEBRATION
Tickets Available On
bookmyshow
+91 92664 70997
+91 9494457274
Support@pracharammedia.in
pracharammedia.in